ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

ఆదివారం 01-02-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 236 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## అప్పుల ఊబిలో రాష్ట్రాలు.. ఏపీ సహా టాప్ 10 స్టేట్స్ ఇవే




2 లో

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రశంసిస్తున్నాయి. అయితే ఈ వృద్ధి మధ్యలోనే అనేక రాష్ట్రాలు తీవ్రమైన అప్పుల భారంతో కుంగిపోతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన 2025 ఆర్థిక సంవత్సర గణాంకాలు ఈ ఆందోళనకర నిజాలను వెలుగులోకి తీసుకొచ్చాయి. ఆర్బీఐ డేటా ప్రకారం, దేశంలోని కొన్ని పెద్ద రాష్ట్రాలు తమ పన్ను మరియు పన్నుయేతర ఆదాయంలో 40 శాతం వరకు కేవలం రుణాలపై వడ్డీ చెల్లింపులకే ఖర్చు చేస్తున్నాయి. దీనివల్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య వంటి కీలక రంగాలకు సరిపడా నిధులు కేటాయించలేని పరిస్థితి ఏర్పడుతోంది. అప్పుల భారంతో అత్యధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న రాష్ట్రాల జాబితాలో పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో నిలిచింది. 2025 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం సుమారు రూ.1.09 లక్షల కోట్ల ఆదాయం పొందగా, అందులో రూ.45,000 కోట్లకు పైగా వడ్డీ చెల్లింపులకే వెచ్చించాల్సి వచ్చింది. అంటే మొత్తం ఆదాయంలో దాదాపు 42 శాతం వడ్డీకే వెళ్లిపోయింది. ఇక, రెండో స్థానంలో ఉన్న పంజాబ్ తన ఆదాయంలో 34 శాతం వడ్డీ చెల్లింపులకే ఖర్చు చేసింది. రూ.70,000 కోట్ల ఆదాయంలో సుమారు రూ.24,000 కోట్లు వడ్డీగా చెల్లించింది. ఆ తర్వాత బీహార్ మూడో స్థానంలో నిలిచింది.

## పాక్, చైనాలను వణికించే న్యూస్.. భారత్‌లోనే ఎస్.యూ-57ఈ ఫైటర్ జెట్ తయారీ..!



2 లో

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): భారత్ అత్యాధునిక 5వ జనరేషన్ స్టెల్త్ ఫైటర్ జెట్ తయారీకి సిద్ధమవుతోంది.

భారత్-రష్యాలు కసలి భారత్‌లోనే ఎస్.యూ-57ఈ ఫైటర్ జెట్ ఉత్పత్తి కోసం కోసం చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే పాకిస్తాన్, చైనాలకు భయం మొదలు కావల్సిందే. ఈ చర్చలు ఫలితాలను ఇస్తే, భారత్ "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి మరింత బలం చేకూరుతుంది. రక్షణ రంగంలో స్వావలంభన ఏర్పడుతుంది. ఇదే సమయంలో భారత్ స్వదేశీ టెక్నాలజీతో తయారు చేసుకుంటున్న 5వ తరం యుద్ధవిమానం ఏఎంసీఏకు మద్దతు లభిస్తుంది. అయితే, ఈ చర్చలపై రష్యా నుంచి బలమైన సంకేతాలు ఉన్నప్పటికీ, న్యూఢిల్లీ ఇంకా దీనిపై అధికారికంగా స్పందించలేదు.

ఎస్.యూ-57ఈ ఫైటర్ జెట్ :

ఎస్.యూ-57ఈ ఫైటర్ జెట్ రష్యా తయారీ ఫిఫ్త్ జనరేషన్ ఫైటర్ జెట్. ఇది ఎగుమతి వేరియంట్. శత్రుదేశాల రాడార్‌లకు చిక్కుండా దాడి చేసే సామర్థ్యం ఉంది. సూపర్ క్రూయిజ్ ఎబిలిటీ, అధునాతన ఏవియానిక్స్, సెన్సార్ ఫ్యూర్, లాంగ్ రేంజ్ ఎయిట్ టూ ఎయిర్, ఎయిర్ టూ గ్రౌండ్ ఆయుధాలతో దాడి చేసే సామర్థ్యం కలిగి ఉంది. దీంతో పాటు చైనీస్, అమెరికన్ 5వ తరం యుద్ధ విమానాలతో పోలిస్తే తక్కువ నిర్మాణ ఖర్చు దీని ప్రత్యేకత.

## నగరంలో అంతులేని విషాదం..

### కుటుంబం సామూహిక ఆత్మహత్య



2 లో

## కీలక పాత్ర ఆయనదే.. నకిలీ మద్యం కేసులో సంచలన విషయాలు



2 లో

## హైదరాబాద్ అభివృద్ధికి రూ.11,460 కోట్లు..




2 లో


## కొడుకు కాదు రాక్షసుడు

### తల్లిదండ్రులు, చెల్లిని హత్య చేసి, ఆపై!



2 లో

## 400 మీటర్ల ప్రయాణానికి రూ.18 వేలు..



2 లో

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఇన్‌స్పెక్టర్



2 లో

## వాకింగ్‌కు వెళ్లి వస్తుండగా ఎదురింటి కుక్క దాడి..

### మహిళ ముఖంపై 50కు పైగా కుట్లు



2 లో

## 'కోతి' అని సరదాగా పిలిచిన భర్త.. మోడల్ ఆత్మహత్య!



2 లో

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): సరదాగా అన్న మాట ఒక ప్రాణాన్ని బలితీసుకుంది. భర్త తనను 'కోతి' (బందరియా) అని పిలిచినందుకు మనస్తాపం చెందిన ఒక మోడల్ బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని ఇందిరానగర్ ప్రాంతంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది.

అసలేం జరిగింది?

పోలీసుల కథనం ప్రకారం.. ఆదత్‌గంజ్ ప్రాంతానికి చెందిన తన్నూ సింగ్ అనే యువతికి, రాహుల్ సింగ్ అనే వ్యక్తికి నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగింది. తన్నూ సింగ్ మోడలింగ్‌పై మక్కువతో ఆ రంగంలో రాణిస్తోంది. తన అందం, కెరీర్ పట్ల ఆమె ఎంతో శ్రద్ధ వహించేది. జనవరి 28న ఈ దంపతులు సీతాపూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వచ్చారు. బుధవారం సాయంత్రం కుటుంబ సభ్యులంతా కలిసి సరదాగా ముచ్చటించుకుంటున్నారు. ఈ క్రమంలో భర్త రాహుల్ సింగ్ తన భార్య తన్నూను చూసి సరదాగా 'కోతిలా ఉన్నావు' అని వ్యాఖ్యానించాడు. అందరి ముందు భర్త అలా అనడంతో తన్నూ తీవ్ర అవమానంగా భావించింది.

## సిట్ నోటీసులపై ఏం చేద్దాం..?

### నేతలు, న్యాయవాదులతో కేసీఆర్ సమాలోచనలు



2 లో

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): ఫోన్ ట్యాపింగ్ కేసులో నేడు విచారణకు సిద్ధంగా ఉండాలంటూ సిట్ జారీచేసిన నోటీసులుపై ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలు, న్యాయనిపుణులతో సమాలోచనలు జరుపుతున్నారు. శుక్రవారం నుంచి ఎర్రవల్లిలోనే కేటీఆర్, హరీశ్‌రావు ఉండగా శనివారం ఉదయం నుంచి పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ స్ట్రాటజీ

# సీఎం రేవంత్ కీలక సూచనలు



- అమెరికా నుంచే సీఎం రేవంత్ సమీక్ష
- జూమ్ మీటింగ్‌లో కీలక నేతల పాల్గొనడం
- 90% సీట్లే లక్ష్యంగా కాంగ్రెస్ టార్గెట్
- రెబల్స్‌పై సీఎం రేవంత్ హెచ్చరికలు
- టికెట్ రాని నేతలకు భవిష్యత్ హామీ
- మున్సిపల్ ఎన్నికల కీలక తేదీలు
- కాంగ్రెస్-బీఆర్ఎస్-బీజేపీ మధ్య త్రిముఖ పోరు

మిగతా 2 లో

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం)

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ పట్టణపోరులోనూ అదే రిపీట్ చేయాలనుకుంటుంది. ఈ మేరకు వ్యూహాలకు పదునుపెడుతోంది. తాజాగా..మున్సిపల్ ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా నుండే సమీక్షా సమావేశం నిర్వహించారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ ఏర్పాటు చేయగా అందులో సీఎం రేవంత్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ జూమ్ మీటింగ్‌లో జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.

## కోఠి కాల్పుల ఘటనలో కీలక పరిణామం.. వెలుగులోకి వచ్చిన సీసీ టీవీ ఫుటేజ్




2 లో

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): నగర నడిబొడ్డున ఎప్పుడూ రద్దీగా ఉండే కోఠి బ్యాంక్ స్ట్రీట్ ప్రాంతం శనివారం ఉదయం కాల్పులతో ఉలిక్కిపడింది. ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం సమీపంలో పట్టపగలే దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చిన ఒక వ్యాపారిని లక్ష్యంగా చేసుకుని, కాల్పులు జరిపి రూ. 6 లక్షలతో

## ఢిల్లీకి చేరిన జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం




2 లో

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం ఢిల్లీకి చేరింది. శ్రీధర్ పై ఆరోపణలు చేస్తున్న వీణ ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేసింది. శ్రీధర్ పై న్యాయవాది అజాద్ కేసు నమోదు చేయగా, ఈ ఇష్యూను జాతీయ మానవ హక్కుల కమిషన్ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే అరవ శ్రీధర్ వ్యవహారం జనసేన పార్టీకి తలనొప్పిగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై జనసేన సైతం విచారణకు కమిటీ వేస్తున్నట్టు ప్రకటించింది.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం


## సిట్ నోటీసులపై ఏం చేద్దాం..? నేతలు, న్యాయవాదులతో కేసీఆర్ సమాలోచనలు


మొదటి పేజీ తరువాయి

సిట్ నోటీసులపై కోర్టుకు వెళ్దామా లేక విచారణకు హాజరు అవుదామా అనే విషయంలో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తాను ఎర్రవల్లిలో ఉంటున్నానని తదుపరి నోటీసులు, విచారణ ఏదైనా ఇదే చిరునామా కింద జరపాలని కోరినప్పటికీ సిట్ అధికారులు మాత్రం నందినగర్ నివాసానికే వెళ్లడం అక్కడ ఎవరూ లేకపోవడంతో గోడకు నోటీసులు అతికించడం పట్ల ఏం చేద్దామనేదానిపై డిస్కషన్ నడుస్తున్నట్లు తెలుస్తోంది.

కలిసివస్తుందా? బెడిసికొడుతుందా?:

గురువారం ఇచ్చిన నోటీసులకు సమాధానంగా తాను మున్సిపోల్స్ బిజీలో ఉన్నానని అందువల్ల శుక్రవారం నాటి విచారణకు హాజరుకాలేనని కేసీఆర్ సిట్ అధికారులకు బదులిచ్చారు. విచారణకు మరో తేదీని నిర్ణయించాలని సూచించారు. అయితే కేసీఆర్ ఇచ్చిన సమాధానానికి గంటల వ్యవధిలోనే రియాక్ట్ అయిన సిట్ అధికారులు ఆదివారమే విచారణకు సిద్ధంగా ఉండాలని రెండోసారి నోటీసులు ఇవ్వడం ఇప్పుడు బీఆర్ఎస్ కు టెన్షన్ గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ పూర్తయినా బీ ఫామ్స్ పంపిణీ ఇంకా పూర్తి కాలేదు. రెబల్స్ గొడవ ఇంకా భగ్గుమంటూనే ఉంది. అభ్యర్థులనంతా బుజ్జగించుకునే సమయంలో పార్టీ ముఖ్యనేతలంతా కేసీఆర్ విచారణ చుట్టూ ఫోకస్ చేస్తే అది ఎన్నికల్లో ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందో అనే చర్చ గులాబీ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. దీంతో కేసీఆర్ సిట్ దర్యాప్తు విషయంలో ఎలా ముందుకు వెళ్తే రాజకీయంగా కలిసి రాబోతోంది? లీగల్ గా తన వైపు అనుకూలత ఉండబోతోంది అనే అంశాలపై బేరీజు వేసుకుకుని ముందడుగు వేయబోతున్నట్లు తెలుస్తోంది.

## నగరంలో అంతులేని విషాదం.. కుటుంబం సామూహిక ఆత్మహత్య



న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. చర్లపల్లి–ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌ల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వారి ఆత్మహత్యలకు గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

శనివారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో రైల్వే ట్రాక్‌పై మూడు మృతదేహాలు పడి ఉండటాన్ని చూసిన గూడ్స్ రైలు లోకోపైలట్ వాకీటాకీ ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మృతులు బోడుప్పల్ ప్రాంతానికి చెందిన తల్లి పిన్నింటి విజయశాంతి (38), కొడుకు విశాల్ రెడ్డి, కుమార్తె చేతన రెడ్డిలుగా గుర్తించారు.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. విజయశాంతి కూతురు చేతన రెడ్డి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతుండగా, కొడుకు విశాల్ రెడ్డి ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. విజయశాంతి తన ఇద్దరు పిల్లలతో హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో ఉంటుండగా.. ఆమె భర్త సురేందర్ రెడ్డి నెల్లూరులో ఉంటున్నాడు.

## కోఠి కాల్పుల ఘటనలో కీలక పరిణామం.. వెలుగులోకి వచ్చిన సీసీ టీవీ ఫుటేజ్

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ఇప్పుడు వెలుగులోకి వచ్చి సంచలనం సృష్టిస్తోంది.

ఆ వీడియోలో ఉదయం సుమారు 7 గంటల సమయంలో రిషద్ తన స్కూటీపై కోఠిలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్ద ఉన్న ఏటీఎం సెంటర్‌కు చేరుకున్నడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు, రిషద్ తన స్కూటీ దిగేలోపే అతడిని చుట్టుముట్టారు. తొలుత తుపాకీతో బెదిరించి నగదు బ్యాగును లాక్కోవడానికి ప్రయత్నించారు. అయితే రిషద్ వారిని గట్టిగా ప్రతిఘటించడంతో దుండగులు అతడి కాలిపై కాల్పులు జరిపారు. అనంతరం తీవ్ర రక్తస్రావంతో పడిపోయిన రిషద్ వద్ద నుంచి రూ. 6 లక్షల నగదును లాక్కొని దుండగులు స్కూటీపై అక్కడి నుంచి వేగంగా చాదర్‌ఘట్ వైపు పారిపోవడం సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ చోరీకి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

## కీలక పాత్ర ఆయనదే.. నకిలీ మద్యం కేసులో సంచలన విషయాలు

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): ఏపీ నకిలీ మద్యం కేసు లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసు నిందితుడు టీడీపీ మాజీ నేత జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్, అకౌంటెంట్ అంగురసును రెండు రోజుల పాటు ఎక్సైజ్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారించారు. అయితే రెండో రోజు విచారణలో నిందితులు కీలక విషయాలు తెలిపారు. నకిలీ మద్యం వ్యవహారంలో అద్దేపల్లి జనార్ధన్ రావుదే కీలక పాత్ర అని నిందితులు స్పష్టం చేశారు. 2025 జనవరిలోనే ములకలచెరువులో జనార్ధన్ రావు నకిలీ మద్యం తయారు చేయాలని ప్లాన్ చేసినట్లు తెలిపారు. జులై నుంచి నకిలీ మద్యం తయారు చేసినట్లు నిందితులు చెప్పారు. విజయవాడ ఇబ్రహీంపట్నం మాదిరిగానే అన్నమయ్య జిల్లా ములకల చెరువులోనూ నకిలీ మద్యం తయారు చేసిన సమీప గ్రామాల్లోని బెల్ట్ షాపులకు సరఫరా చేసినట్లు నిందితులు వాంగ్మూలం ఇచ్చారు.

ఇక ఈ కేసులో ఎక్సైజ్ పోలీసులు ఇప్పటివరకూ 29 మందిని విచారించారు. కీలక నిందితులు జయచంద్రారెడ్డి,ఆయన బావమరిది గిరిధర్ రెడ్డి పరారీలో ఉన్నారు. జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్, అకౌంటెంట్ అంగురసును రెండు రోజులు కస్టడీ విచారణ తర్వాత పోలీసులు కోర్టులో ప్రవేశ పెట్టారు.

## ఢిల్లీకి చేరిన జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం



న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం ఢిల్లీకి చేరింది. శ్రీధర్ పై ఆరోపణలు చేస్తున్న వీణ ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేసింది. శ్రీధర్ పై న్యాయవాది అజాద్ కేసు నమోదు చేయగా, ఈ ఇష్యూను జాతీయ మానవ హక్కుల కమిషన్ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే అరవ శ్రీధర్ వ్యవహారం జనసేన పార్టీకి తలనొప్పిగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై జనసేన సైతం విచారణకు కమిటీ వేస్తున్నట్టు ప్రకటించింది. కాగా ఎమ్మెల్యే శ్రీధర్ తనను వీణ ట్రాప్ చేసి మోసం చేసిందని ఆరోపిస్తున్నారు. తనపై వీణ బెదిరింపులకు పాల్పడుతోందని తన తల్లితో రిటర్న్ కంప్లైంట్ కూడా ఇప్పించారు.

మరోవైపు వీణ తనను అరవ శ్రీధర్ వాడుకుని మోసం చేశాడని చెబుతోంది. అతడితో చేసిన చాటింగ్, వీడియో కాల్స్ రికార్డింగ్ లను బయటపెడుతోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో ఉన్న సమయంలోనూ వీరిద్దరూ వీడియో కాల్ మాట్లాడుకోవడం సంచలనంగా మారింది. దీనిపై ప్రతిపక్ష వైసీపీ తీవ్ర విమర్శలు చేస్తోంది. సభకు ఉన్న గౌరవాన్ని పాగొట్టేలా అరవ శ్రీధర్ వ్యవహరించారని, చరిత్రలో ఇలా జరగటం మొదటిసారి అంటూ మండిపడుతోంది. ఇక ఇప్పుడు జాతీయ మానవ హక్కుల కమిషన్ విచారణకు స్వీకరించడంతో కేసులో ఎలాంటి మలుపులు తిరుగుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

## హైదరాబాద్ అభివృద్ధికి రూ.11,460 కోట్లు.. 2026-27 ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టిన జిఎచ్ఎంసి

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): మహానగర అభివృద్ధే లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిఎచ్ఎంసి) 2026–27 ఆర్థిక సంవత్సరానికి భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో రూ. 11,460 కోట్ల బడ్జెట్ ముసాయిదాకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అయితే, గతేడాది బడ్జెట్ కంటే ఈసారి కేటాయింపులు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా విలీన మున్సిపాలిటీల అభివృద్ధి, రోడ్ల విస్తరణ, పారిశుధ్య నిర్వహణపై ఈ బడ్జెట్‌లో ప్రాధన్యతను ఇచ్చారు. పాత జీహెచ్ఎంసీ పరిధిలో మున్సిపాలిటీలకు రూ. 9,200 కోట్లు, కొత్తగా విలీనం అయిన 27 మున్సిపాలిటీలకు రూ. 2,260 కోట్లు కేటాయించారు.

నగరంలో పెరిగిన ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, కొత్త ఫ్లైఓవర్లు, రోడ్ల నిర్వహణ కోసం రూ. 1,720 కోట్లు ఖర్చు చేయనున్నారు. సిటీలో పచ్చదనాన్ని పెంచేందుకు రూ. 590 కోట్లతో ప్రత్యేక కార్యాచరణను కూడా రూపొందించారు. భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల్లో సమస్య తలెత్తకుండా స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రూ. 550 కోట్లు కేటాయించారు. బడ్జెట్‌కు కేటాయించిన మొత్తం సొమ్మును ఆస్తి పన్ను, టౌన్ ప్లానింగ్ ఫీజులు, ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా సమకూర్చనున్నట్లుగా తెలుస్తోంది.

## కొడుకు కాదు రాక్షసుడు....తల్లిదండ్రులు, చెల్లిని హత్య చేసి, ఆపై!

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): కర్నాటకలో దారుణం జరిగింది. తల్లిదండ్రులను, చెల్లిని హత్య చేసిన కుమారుడు వారిని ఇంట్లో పాతిపెట్టాడు. ఈ ఘటన విజయనగర జిల్లా కొట్టూరు గ్రామంలో చోటు చేసుకుంది. భీమరాజ్ 50, జయలక్ష్మి 45 దంపతులకు అమృత 17, అక్షయ్ కుమార్ 24 అనే ఇద్దరు సంతానం ఉన్నారు. కాగా అక్షయ్ కుమార్ ఈ నెల 27న తన తల్లిదండ్రులు, సోదరి కనిపించడం లేదు అంటూ పోలీసులకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో అక్షయ్ కుమార్ కదలికలపై వారికి అనుమానం వచ్చింది. దీంతో అతడిని విచారించగా తానే హత్య చేశానని ఒప్పుకున్నాడు. నిందితుడి తల్లిదండ్రులను, సోదరిని దారుణంగా హత్య చేసి ఇంట్లోనే పాతిపెట్టినట్టు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు హత్యకు గల కారణాల గురించి దర్యాప్తు చేస్తున్నారు. అక్షయ్ స్థానికంగా టైర్ల దుకాణం నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.

## పాక్, చైనాలను వణికించే న్యూస్.. భారత్‌లోనే ఎస్.యూ-57ఈ ఫైటర్ జెట్ తయారీ..!

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి తయారీ: సుఖోయ్ ఎస్.యూ–57 భారత్‌లో సంయుక్తంగా తయారు చేసే అంశంపై భారత్–రష్యా మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని రష్యా ఏరోస్పేస్ రంగానికి చెందిన ఉన్నతాధికారులు తెలిపారు. రష్యా యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్ కూడా ఈ విషయాన్ని వెల్లడించింది. ఎగుమతి వేరియంట్‌ను భారత్‌లో లైసెన్స్ ఆధారంగా తయారు చేయడం ఒక ఛాయిస్ అని యూఏసీ సీఈఓ వాదిమ్ బడేఖా తెలిపారు.

ఎస్.యూ–57 యుద్ధవిమానాలను ప్రస్తుతం ఇండియాలో ఎస్.యూ–30ఎంకేఐ తయారు చేస్తున్న ఫెసిలిటీల్లోనే ఉత్పత్తి చేసే అవకాశం పరిశీలనలో ఉంది. తయారీలో భారత పరిశ్రమల భాగస్వామ్యం, స్వదేశీ వ్యవస్థల వినియోగం కీలకంగా ఉండే అవకాశం ఉంది.

ఇదిలా ఉంటే, రష్యా ప్రభుత్వ ఆయుధ ఎగుమతిదారు రోసోబోరోనెక్స్ పోర్ట్ కూడా భారత్‌కు ఎస్.యూ–57 యుద్ధ విమానాల సరఫరాతో పాటు దేశీయంగా ఉత్పత్తి చేసే ప్రతిపాదన చేసినట్లు రష్యన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. భారత్ స్వతహాగా అభివృద్ధి చేస్తున్న అడ్వాన్స్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రోగ్రామ్‌కు సాంకేతిక సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా పేర్కొంది.ఏఎంసీఏ 2030 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఈ మధ్యకాలంలో వైమానిక బలోపేతానికి 5వ తరం యుద్ధ విమానాలు చాలా కీలకంగా మారాయి.


## మన్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ స్ట్రాటజీ సీఎం రేవంత్ కీలక సూచనలు

మొదటి పేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికల నివేదికను మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికలపై సీఎం మంత్రులకు కీలక సూచనలు చేశారు. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 90శాతం స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని టార్గెట్ నిర్దేశించారు. ఎక్కడా కూడా రెబల్స్ బెడద లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రెబల్స్ బరిలో ఉంటే వారితో మాట్లాడని.. ఫిబ్రవరి 3న నామినేషన్లకు తుది గడువు ఉండటంతో ఆ లోపు వారితో విత్‌డ్రాలు చేయించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా రెబల్స్ పోటీలో ఉండొద్దని అలా ఉంటే.. పార్టీకి ప్రమాదమని హెచ్చరించారు. టికెట్లు రాని వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ అడంగా ఉంటుందని.. నాయకులకు తగిన ప్రతిఫలం దక్కుందని చెప్పారు.

ఇదిలా ఉండగా.. తెలంగాణలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరననున్నాయి. ఫిబ్రవరి 13న కౌంటింగ్, ఫిభ్రవరి 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నిక జరగనుంది. ఈ నెల 28న నామినేషన్ల ప్రక్రియ మొదలవ్వగా జనవరి 30న ముగిసింది. ఫిబ్రవరి 3న విత్ డ్రాలకు అవకాశం కల్పించగా.. చాలా చోట్ల రెబల్స్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీలు, ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఎలాగానై పట్టునిలుపుకోవాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయి.

## 400 మీటర్ల ప్రయాణానికి రూ.18 వేలు.. భారతీయుల పరువు తీస్తున్నారుగా!



న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): ముంబైలో అమెరికా పర్యాటకురాలికి చేదు అనుభవం ఎదురైంది. కేవలం 400 మీటర్ల దూరం ప్రయాణానికి ఓ టాక్సీ డ్రైవర్ రూ. 18వేలు వసూలు చేశాడు. దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన పర్యాటకురాలు దీనిపై ట్విట్టర్ లో పోస్ట్ పెట్టింది. తన పోస్ట్ లో.. ముంబై విమానాశ్రయం నుండి ఓ స్టార్ హోటల్ వెళ్లేందుకు టాక్సీ బుక్ చేసుకున్నట్టు తెలిపింది. హోటల్ వద్ద దిగిన తరవాత టాక్సీ డ్రైవర్ దేవరాజ్ యాదవ్ రూ. 18వేలు డిమాండ్ చేసినట్టు పేర్కొంది. విమానాశ్రయం నుండి హోటల్ కేవలం 400 మీటర్ల దూరం మాత్రమే ఉందని కానీ 18వేలు వసూలు చేశాడని ఆవేదన వ్యక్తం చేసింది.

బాధిరాలి ట్వీట్ వైరల్ అవ్వడంతో నెటిజన్లు పోలీసులకు ట్యాగ్ చేశారు. దీంతో పోలీసులు అతడి ఆచూకీ తెలుసుకుని అరెస్ట్ చేశారు. ఇక ప్రస్తుతం అమెరికా మహిళ ట్వీట్ నెట్టింట్ వైరల్ అవుతూ ఉండగా నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇలాంటి పనుల వల్లనే ఇండియా పరువు పోతోందని అంటున్నారు. ఇలాంటివి రిపీట్ అవ్వడం వల్ల దేశానికి రావాలంటే టూరిస్టులు భయపడిపోతారని తరవాత వచ్చే ఆదాయం కూడా రాకుండా పోతుందని ఫైర్ అవుతున్నారు. అవసరం ఉంటే టిప్ అడగాలని కానీ వచ్చిన అతిధుల వల్ల ఇష్టం వచ్చినట్టు డబ్బులు వసూలు చేయవద్దని మండిపడుతున్నారు.

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఇన్‌స్పెక్టర్..అరెస్ట్ సమయంలో హైడ్రామా వైరల్



న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): ఖాకీ చొక్కా మాటున అవినీతికి పాల్పడుతూ ఓ పోలీస్ ఇన్‌స్పెక్టర్ లోకాయుక్త అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఈ ఘటన బుధవారం బెంగళూరులోని సిర్సీ సర్కిల్ వద్ద చోటుచేసుకుంది. అయితే, పట్టుబడిన సమయంలో సదరు అధికారి చేసిన హంగామా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

అసలేం జరిగింది?

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కే.పీ. అగ్రహార పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గోవిందరాజు, ఒక చిట్ ఫండ్ మోసం కేసులో ఒక వ్యక్తిని నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు రూ. 4 లక్షల లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఈ విషయాన్ని లోకాయుక్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగారు. సిర్సీ సర్కిల్ సమీపంలోని సీ.ఏ.ఆర్ గ్రౌండ్ వద్ద లంచం తీసుకుంటుండగా లోకాయుక్త అధికారులు గోవిందరాజును చుట్టుముట్టారు. ఆ సమయంలో సివిల్ డ్రెస్‌లో ఉన్న అధికారుల నుంచి తప్పించుకునేందుకు ఇన్‌స్పెక్టర్ గట్టిగా కేకలు వేస్తూ, ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం చేశారు. నడిరోడ్డుపై ఒక యూనిఫాంలో ఉన్న అధికారిని సాధారణ వ్యక్తులు పట్టుకోవడం చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు.

సోషల్ మీడియాలో విమర్శల వర్షం

ప్రస్తుతం గోవిందరాజుపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరి పాత్రైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఇన్‌స్పెక్టర్ అరెస్ట్‌కు సంబంధించిన వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. 'ఇంత పెద్ద మొత్తంలో లంచం అడిగి, పట్టుబడగానే సానుభూతి కోసం కేకలు వేయడం సిగ్గుచేటు' అని ఒకరు కామెంట్ పెట్టారు. 'యూనిఫాం వేసుకుని ఇలాంటి పనులు చేయడం ఖాకీకే అవమానం' అని మరొకరు మండిపడ్డారు.

## 'కోతి' అని సరదాగా పిలిచిన భర్త.. మోడల్ ఆత్మహత్య!

మొదటి పేజీ తరువాయి

గదిలోకి వెళ్లి ప్రాణాలు తీసుకున్న మోడల్..

భర్త మాటలతో నొచ్చుకున్న ఆమె వెంటనే అక్కడి నుంచి తన బెడ్‌రూమ్‌లోకి వెళ్లి తలుపులు వేసుకుంది. ఆమె అలిగిందని భావించిన కుటుంబ సభ్యులు కాసేపటి తర్వాత సర్దుకుంటుందని అనుకున్నారు. అయితే, రాత్రి భోజనం సమయానికి ఎంత పిలిచినా తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన రాహుల్, కిటికీ గుండా చూడగా ఆమె అపస్మారక స్థితిలో కనిపించింది. వెంటనే తలుపులు పగులగొట్టి ఆమెను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

సున్నిత మనస్తత్వమే కారణమా?

తన్నూ సోదరి అంజలి మీడియాతో మాట్లాడుతూ.. తన్నూ తన అందం విషయంలో చాలా సున్నితంగా ఉండేదని, భర్త అన్న మాట ఆమెను బాగా గాయపరిచిందని తెలిపింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. 'ప్రస్తుతానికి ఈ ఘటనపై ఎటువంటి రాతపూర్వక ఫిర్యాదు అందలేదు. ఆమె సున్నిత మనస్తత్వం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం. అయినప్పటికీ అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నాం' అని లక్నో పోలీసులు వెల్లడించారు.

## వాకింగ్‌కు వెళ్లి వస్తుండగా ఎదురింటి కుక్క దాడి.. మహిళ ముఖంపై 50కు పైగా కుట్లు

న్యూస్ డెస్క్, 31 జనవరి (ఇది కద నిజం): ఉదయాన్నే వాకింగ్ కు వెళ్లిన మహిళపై కుక్క దాడి చేయడంతో ఆమె ముఖం, తలపై తీవ్రగాయాలు అయ్యాయి. ఈ దారుణ ఘటన కర్ణాటకలోని బెంగళూరులో జనవరి 26న జరగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం ఉదయం సుమారు 6.54 గంటల సమయంలో మహిళ వాకింగ్ పూర్తి చేసి ఇంటిలోపలికి వెళ్తుండగా.. ఎదురింటివారి కుక్క ఆమెపై ఒక్కసారిగా దాడికి తెగబడింది. ఆమెను కుక్క నుంచి విడిపించేందుకు వచ్చిన ఆ ఇంటి వ్యక్తిని కూడా కుక్క రోడ్డుమీదికి ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో మహిళ ముఖం, తలపై తీవ్రగాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఒక కారులో ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. మహిళకు తల, ముఖం, మెడపై మొత్తం 50కి పైగా కుట్లు పడినట్లు వైద్యులు వెల్లడించారు. కాగా.. ఘటన తర్వాత కూడా ఆ ఇంటివారు కుక్కను కట్టేయకపోవడం గమనార్హం. రెండోసారి మహిళ ఇంటిలోకి వెళ్లేందుకు కుక్క ప్రయత్నించగా.. మరో మహిళ దానిని తరిమింది. ఈ ఘటనకు సంబంధించిన విజువల్స్ అక్కడున్న సీసీటీవీ ఫుటేజీలో రికార్డయ్యాయి.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమరేష్ రెడ్డి అనే వ్యక్తి ఆ కుక్కను పెంచుతున్నాడు. అది ఉన్నట్లుండి మహిళపై, ఆమె కాపాడేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై దాడి చేసింది. కానీ ఆ వ్యక్తి పరిస్థితి ఎలా ఉందన్న విషయం వెల్లడించలేదు. ప్రస్తుతం బాధిత మహిళ చికిత్స పొందుతోంది. ఎదురింటివారి నిర్లక్ష్యం కారణంగానే తన భార్యపై పెంపుడు కుక్క దాడి చేసిందని భర్త ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికులు, ప్రత్యక్ష సాక్షుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. కాగా.. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా ఆ కుక్కను పెంచుతున్న వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, ఇంత క్రూరమైన కుక్కను పెంచడం నేరంగా పరిగణించాలని, బాధిత మహిళకు నష్టపరిహారం చెల్లించాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

## అప్పుల ఊబిలో రాష్ట్రాలు.. ఏపీ సహా టాప్ 10 స్టేట్స్ ఇవే..

మొదటి పేజీ తరువాయి




రాష్ట్రం సంపాదించిన రూ. 62,000 కోట్ల ఆదాయంలో సుమారు రూ. 21,000 కోట్లు వడ్డీ చెల్లింపులకు వెళ్లాయి.. ఇది మొత్తం ఆదాయంలో 33 శాతం.

ఇక, నాలుగో స్థానంలో ఉన్న కేరళ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.03 లక్షల కోట్ల ఆదాయం పొందగా, దాదాపు 28 శాతం అంటే సుమారు రూ. 29,000 కోట్లు వడ్డీ చెల్లింపులకే ఖర్చు చేసింది. ఆ తర్వాత ఐదో స్థానంలో ఉన్న తమిళనాడు, అధిక పన్ను ఆదాయం ఉన్న రాష్ట్రాల్లో ఒకటైనా, అప్పుల భారంతోనే కొనసాగుతోంది. రాష్ట్రం తన ఆదాయంలో సుమారు 28 శాతం లేదా రూ. 62,000 కోట్లు వడ్డీగా చెల్లించింది.

ఆంధ్రప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాలు...టాప్ 10 అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాల జాబితాలో హర్యానా, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ కూడా ఉన్నాయి. హర్యానా తన రూ. 94,000 కోట్ల ఆదాయంలో దాదాపు 27 శాతం అంటే.. రూ. 25,000 కోట్లు వడ్డీ చెల్లింపులకే ఖర్చు చేసింది. రాజస్థాన్ రూ. 1.48 లక్షల కోట్ల ఆదాయంలో సుమారు రూ. 38,000 కోట్లు వడ్డీగా చెల్లించి ఏడవ స్థానంలో నిలిచింది. ఇక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా తీవ్ర అప్పుల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం సుమారు రూ. 1.2 లక్షల కోట్ల ఆదాయం పొందగా, అందులో దాదాపు రూ. 29,000 కోట్లు వడ్డీ చెల్లింపులకే వెచ్చించాల్సి వచ్చింది.

మరోవైపు, మధ్యప్రదేశ్ తొమ్మిదో స్థానంలో నిలిచింది. రాష్ట్రం ఛీ2025లో రూ. 1.23 ట్రిలియన్ల ఆదాయం పొందగా, అందులో సుమారు రూ. 27,000 కోట్లు లేదా 22 శాతం వడ్డీ చెల్లింపులకే వెళ్లాయి. పదో స్థానంలో ఉన్న కర్ణాటక రూ. 2.03 ట్రిలియన్ల ఆదాయం పొందినా, దాదాపు 19 శాతం అంటే రూ. 39,000 కోట్లు వడ్డీ చెల్లింపులకే ఖర్చు చేసింది అని ఆర్బీఐ గణాంకాలు చెబుతున్నాయి.. అయితే, రాష్ట్రాల ఆదాయంలో ఇంత పెద్ద మొత్తంలో వడ్డీ చెల్లింపులు జరగడం వల్ల కొత్త రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రులు, సంక్షేమ పథకాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత ఏర్పడుతోంది. ఆర్థిక క్రమశిక్షణ, ఆదాయ వనరుల విస్తరణ మరియు ఖర్చుల నియంత్రణ లేకపోతే ఈ అప్పుల భారం భవిష్యత్తులో మరింత తీవ్రమయ్యే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ఇది కద నిజం: ఖుత్బుల్లాపూర్‌లోని సుభాష్‌నగర్ 290 డివిజన్, జె.కే.నగర్‌లో రాజస్థానీ విశ్వకర్మ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని నేమిచంద్ జీ, సియారాం జీ, దేవకరణ్ జీ, తేజరాజ్ జీ, నారాయణ్ జీ, సాగర్ జీ , సి.ఎల్. శర్మ జీలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లా రెడ్డి, అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, హనుమాన్ హాజరై, విశ్వకర్మ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిల్పకళ, కార్మిక నైపుణ్యం మరియు కష్టానికి నిలువెత్తు రూపమైన విశ్వకర్మ దేవుని ఆశీస్సులు సమాజమంతటికీ ఉండాలని కోరుకున్నారు. సమాజ అభివృద్ధికి, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడానికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను దిగ్విజయం చేశారు.

# ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మండల సమస్యలపై వినతిపత్రం అందజేత



ఇది కద నిజం: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకర్పల్లికి వచ్చిన బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి మండలంలోని పలు సమస్యలపై స్థానిక బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా మండలంలో గుంతలమయంగా మారిన రోడ్ల దుస్థితిని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే కరోనా మహమ్మారి కంటే ముందు గొల్లగూడెం మరియు చిట్టిగిద్ద రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ ఉన్న రైళ్లను పునరుద్ధరించి, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఎస్. చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి మరియు చిట్టిగిద్ద సర్పంచ్ పి. శ్రీధర్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, మాజీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బి. గలయ్య, మాజీ జిల్లా కార్యదర్శి ఎస్. జగన్, నాగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ దిరత్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు వార్డు సభ్యులు లక్ష్మణ్, గుణాకర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు డి. శ్రీహరి, మణికంఠ రెడ్డి, అశోక్, మాణిక్యం, మధుసూదన్ రెడ్డి, విట్టల్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి



ఇది కద నిజం, పరిగి:మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పరిగి మున్సిపాలిటీలోని నస్కల్ గ్రామం 1వ వార్డులో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దండు శోభారాణి అశోక్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. ఎమ్మెల్యే TRR కి మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.రాబోయే రోజుల్లో 1వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే TRR ప్రజలను కోరారు

# కేసీఆర్ విచారణకు మద్దతుగా తరలిరండి

### ● ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావు గౌడ్ పిలుపు



ఇది కద నిజం:ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (ఆదివారం, 01/02/2026) హాజరవుతున్న నేపథ్యంలో, ఆయనకు సంఘీభావం తెలిపేందుకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, సీతాఫలమండి, బౌద్ధనగర్ డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, మహిళా నేతలు, ఉద్యమకారులు మరియు పోలింగ్ బూత్ కమిటీల ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఆదివారం ఉదయం 10:30 గంటల కల్లా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరూ చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ ప్రియతమ నేతకు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ గుర్తుచేశారు.

# కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం

### - కుక్కునూరు మండల టీడీపీ అధ్యక్షుడు ముళిశెట్టి నాగు



ఇది కద నిజం, కుక్కునూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే అసలైన సంక్షేమం సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముళిశెట్టి నాగేశ్వర్రావు (నాగు) అన్నారు. కుక్కునూరు మండల కేంద్రంలో శనివారం కూటమి నాయకులు, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు, అధికారులతో కలిసి ఆయన వృద్ధులు, దివ్యాంగులు, వితంతుల ఇంటింటికి వెళ్లి ఫించన్ల పంపిణీ చేపట్టారు. అనంతరం ముళిశెట్టి నాగు మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా పెంచిన పింఛన్ నగదును తీసుకుంటూ పేద వర్గాల ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మరోసారి ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేసి చంద్రబాబు పేదల పక్షపాతి అని నిరూపించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, కుక్కునూరు టౌన్ టీడీపీ అధ్యక్షుడు పిచ్చుక హరిబాబు, సూర్ల సూర్యం, పాదం రాము, శ్రీరామోజు రమణయ్య, అంగిరేకుల ఏసు, అరవా నాగేశ్వర్రావు, నిర్మల గోపి, కాకులమారి హరిబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అండర్19 క్రికెట్ జట్టుకు వేముల జనిక్ష ఎంపిక

### ● బీజేపీ అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ హర్షం



ఇది కద నిజం:తెలంగాణ రాష్ట్ర మహిళల అండర్19 క్రికెట్ జట్టుకు వేముల జనిక్ష ఎంపిక కావడం పట్ల బీజేపీ అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ ప్రత్యేకంగా స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా ఓబీసీ సెక్రటరీ వేముల రమేష్ కుమార్తె అయిన జనిక్ష, తన అద్భుతమైన ప్రతిభతో ఈ స్థానాన్ని దక్కించుకోవడం గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. “జనిక్ష సాధించిన ఈ విజయం కేవలం ఆమె కుటుంబానికే కాక, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి కూడా గర్వకారణం. ఎంతో కఠిన సాధన, క్రమశిక్షణ ఉంటే తప్ప ఇలాంటి రాష్ట్ర స్థాయి అవకాశాలు రావు. ఆమె భవిష్యత్తులో భారత జాతీయ జట్టుకు కూడా ఎంపికై, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను“ అని ప్రశంసించారు. ఆమె క్రీడా ప్రయాణానికి తమ వంతు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులి బలరాం, హరి తదితర బీజేపీ నాయకులు పాల్గొని జనిక్షకు శుభాకాంక్షలు తెలిపారు.

# జంగారెడ్డిపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



ఇది కద నిజం:గండీడ్ మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడల్లో రాణించాలని వారిని ఉత్సాహపరిచారు. జాతర వంటి పర్వదినాల్లో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నర్సింగి పోలీసుల ‘స్వచ్ఛ‘ సేవ

- కొకాపేట మైదానంలో పేరుకుపోయిన గాలిపటాల వ్యర్థాల తొలగింపు
- నార్సింగి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్ నేతృత్వంలో క్లీనింగ్ డ్రైవ్
- పర్యావరణాన్ని కాపాడాలని, మంజా వాడొద్దని విజ్ఞప్తి
- సహకరించిన స్వచ్ఛంద సేవకులకు పోలీసుల కృతజ్ఞతలు



ఇది కద నిజం,నార్సింగి, జనవరి: సంక్రాంతి సంబరాల అనంతరం కొకాపేట గ్రామ పరిధిలో పేరుకుపోయిన గాలిపటాల వ్యర్థాలను నార్సింగి పోలీసులు విజయవంతంగా తొలగించారు. కొకాపేట సర్వే నెం. 65 ప్రాంతంలో భారీగా పేరుకుపోయిన చైనా మంజా, చిరిగిన గాలిపటాలు మరియు ఇతర ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. దీనిపై స్పందించిన నార్సింగి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్, స్థానిక స్వచ్ఛంద సేవకులతో కలిసి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ క్లీనింగ్ కార్యక్రమంలో భాగంగా మైదానంలో ఉన్న ప్రమాదకరమైన మంజాను, చెత్తను పూర్తిగా సేకరించి, వాటిని సురక్షితంగా కాల్చివేసి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాజేష్ మాట్లాడుతూ.. మనుషులకు, పక్షులకు ప్రాణసంకటంగా మారే చైనా మంజాను భవిష్యత్తులో ఎవరూ ఉపయోగించకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సామాజిక కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న సేవకులకు నార్సింగి పోలీస్ శాఖ తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ వ్యాప్తంగా ఆందోళనలకు బీఆర్ఎస్ పిలుపు

భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌పై ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక, రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపట్టాలని ఆ పార్టీ పిలుపునిచ్చింది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్‌ను వేధిస్తోందని, రాజకీయ వేధింపుల్లో భాగంగా అవమానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తోందని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. టెలిఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టుకథలు సృష్టించి, ఇప్పుడు సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన వైఖరి అని విమర్శించారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా రేపు రాష్ట్రంలోని 12వేల పైచిలుకు గ్రామాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టడం ద్వారా ప్రభుత్వానికి నిరసన సెగ తగిలేలా చేయాలన్నారు. పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు ఎక్కడికక్కడ తమ సొంత జిల్లాల్లోనే ఉండి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. నిరసనలు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఉండాలని, పోలీసులతో ఘర్షణలకు తావివ్వకుండా ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్... అన్ని చోట్లా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.





## డిసిసిల శిక్షణ తరగతుల ఏర్పాట్లను ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే TRR



ఇది కద నిజం:వికారాబాద్‌లోని అనంతగిరి లో ఫిబ్రవరి 21 నుంచి మార్చ్ 3 వరకు డిసిసిల శిక్షణ తరగతులు నిర్వహించనుండగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,లోకసభ పక్ష నేత రాహుల్ గాంధీ హాజరుకానున్నారు.ఈ నేపథ్యంలో శిక్షణ తరగతుల నిర్వహణకు సంబంధించిన వసతులు,ఏర్పాట్లను ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్తో పాటు టిపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ ,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన కూటమి నాయకులు




ఇది కద నిజం, కుక్కునూరు: మండలంలో కూటమి నాయకులు బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్‌ను అందజేశారు. ఉప్పేరు గ్రామానికి చెందిన కోనూరు సంధ్య అనే మహిళ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు స్థానిక నాయకుల సహాయంతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో శనివారం ఉప్పేరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆ గ్రామ జనసేన సీనియర్ నాయకులు తాండ్ర రవి ప్రసాద్, చల్ల కోటి బాధిత కుటుంబానికి రూ. 77000 చెక్‌ను అందజేశారు. చెక్ అందుకున్న తర్వాత

## కెరీర్ ఆరంభంలో చేదు అనుభవం ఐశ్వర్య రాజేష్

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న ఐశ్వర్య రాజేష్ ఇటీవల వరుస ఇంటర్వ్యూలతో మరోసారి వార్తల్లో నిలుస్తోంది. తన కెరీర్‌లో ఎదురైన సవాళ్లు, ఇండస్ట్రీలోని వాస్తవ పరిస్థితులపై ఆమె చాలా నిజాయితీగా మాట్లాడుతోంది. ఈ క్రమంలో కెరీర్ ప్రారంభ దశలో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని ఆమె ఇటీవల ఒక పాడ్‌క్యాస్ట్‌లో వెల్లడించగా, అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె చెప్పిన వివరాల ప్రకారం, నటిగా తొలి అడుగులు వేస్తున్న రోజుల్లో ఓ సినిమా ఆడిషన్‌కు వెళ్లినప్పుడు దర్శకుడు తనతో అనుచితంగా ప్రవర్తించాడట. పాత్ర పేరుతో తనను సెక్సీ దుస్తులు, నైట్ డ్రెస్సుల్లో చూడాలంటూ మాట్లాడటంతో తీవ్ర అసహనం, కోపం కలిగిందని ఐశ్వర్య వెల్లడించింది.

అతడు పాత్ర గురించి కాదు, నా శరీరాన్ని చూడాలనే ఉద్దేశంతోనే అలా అడిగాడని అర్థమైంది. ఆ సమయంలో నాకు చాలా బాధ అనిపించింది. ఇలాంటి ప్రవర్తనతో అతడు ఇంకెంతమందిని వేధించాడో అని ఆలోచించడమే మరింత కలచివేసింది అని ఆమె చెప్పుకొచ్చింది. అయితే ఆ దర్శకుడి పేరు మాత్రం ఆమె వెల్లడించలేదు. తెలుగమ్మాయే అయినప్పటికీ తమిళ ఇండస్ట్రీలో ముందుగా గుర్తింపు తెచ్చుకుని, ఆ తర్వాత టాలీవుడ్‌లో అడుగుపెట్టింది ఐశ్వర్య రాజేష్. ఆమెకు సినిమాల నేపథ్యం ఉన్నా, దాన్ని ఆసరాగా చేసుకోకుండా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకోవడానికి కష్టపడింది. గ్లామర్ హీరోయిన్ ఇమేజ్‌కు దూరంగా ఉండి, బలమైన పాత్రలు, మహిళా ప్రధాన కథలతో తన నటనకు ప్రాధాన్యం ఇచ్చింది. 'కౌసల్య కృష్ణమూర్తి'తో తెలుగులో పరిచయమైన ఆమెకు ఆ తర్వాత 'వరల్డ్ ఫేమస్ లవర్', 'టక్ జగదీష్' వంటి అవకాశాలు వచ్చినా, అవి ఆశించిన స్థాయిలో సక్సెస్ ఇవ్వలేదు.


అయితే దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఐశ్వర్య రాజేష్ కెరీర్‌కు కొత్త మలుపు వచ్చింది. భాగ్యలక్ష్మి పాత్రలో ఆమె చేసిన గోదావరి యాస, కామెడీ టైమింగ్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. సీరియస్ పాత్రలకే పరిమితమైన ఆమె, ఈ సినిమాలో పూర్తిగా భిన్నంగా కనిపించి తనలో మరో కోణం ఉందని నిరూపించింది. సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో ఆమెకు తెలుగులో మరిన్ని అవకాశాలు వస్తాయని అందరూ భావించారు. మహిళల వస్త్రధారణపై జరుగుతున్న చర్చపై కూడా ఐశ్వర్య తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఎవరైనా తన దుస్తుల గురించి సలహా ఇస్తే, ఎదుటివారికి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో ఆ మాటను గౌరవిస్తానని చెప్పింది. అయితే ఇతరుల దుస్తుల విషయంలో మాత్రం తాను ఎప్పుడూ జోక్యం చేసుకోనని స్పష్టం చేసింది. ప్రతి ఒక్కరికీ వారి ఇష్టం ఉంటుంది. ఎవరికి నచ్చిన దుస్తులు వాళ్లు వేసుకుంటారు" అని ఆమె వ్యాఖ్యానించింది.

## మన టైమ్ స్టార్ట్ అయింది 'ది రాజాసాబ్' స్ట్రీమింగ్




ఈ సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి వచ్చిన సినిమాల్లో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కించిన హారర్‌ఫాంటసీ మూవీ 'ది రాజా సాబ్' కూడా ఒకటి. సంక్రాంతి రేస్‌ను ముందుగా ప్రారంభించిన ఈ చిత్రం.. భారీ అంచనాలు క్రియేట్ చేసినప్పటికీ, థియేటర్లలో మాత్రం ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. బాక్సాఫీసు వద్ద డిజాస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమా నెలరోజులకే డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఇప్పటికే ఓటీటీ విడుదలపై పలు వార్తలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా.. ఆ వార్తలకు చెక్ పెడుతూ అధికారిక ప్రకటన విడుదల చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్. ఈ సినిమా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది.

మన టైమ్ స్టార్ట్ అయింది..భారతదేశపు అతిపెద్ద సూపర్ స్టార్ మాయాజాలంలో మునిగిపోవడానికి సిద్ధంగా ఉండండి" అనే క్యాప్షన్ జత చేశారు. అయితే ఇక్కడ ఓ ఆసక్తికర విషయం ఏమిటంటే.. ఈ మూవీ కేవలం తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో మాత్రమే స్ట్రీమింగ్ చేయనున్నట్లు సమాచారం. హిందీ వెర్షన్‌పై మాత్రం క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ సంగీతం అందించగా.. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం దక్కని ఈ సినిమా.. ఓటీటీలో అయినా ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.




## జులై బరిలోకి చిరంజీవి




'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాతో ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.360 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ భారీ విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న చిరు ఇప్పుడు తన తదుపరి సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ 'విశ్వంభర'ను వెండితెరపైకి తెచ్చేందుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వీఎఫ్ఎక్స్ పనుల వలన ఆలస్యం అవుతూ వస్తుంది. అయితే ప్రస్తుతం గ్రాఫిక్స్ పనులు తుది దశకు చేరుకోవడంతో, జూలై తొలి వారంలో ముఖ్యంగా జూలై 9 లేదా 10వ తేదీన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై ఇటీవల జరిగిన విలేకర్ల సమావేశంలో చిరంజీవి కూడా సానుకూలంగా స్పందిస్తూ, జూలైలో సినిమా వచ్చే అవకాశముందని ధృవీకరించినట్లు తెలుస్తుంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ సుమారు రూ.75 కోట్ల వరకు కేవలం గ్రాఫిక్స్ కోసమే ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

## చిరు మాటలపై తమ్మారెడ్డి బోల్డ్ కామెంట్స్



ఇటివల ఇండస్ట్రీలో 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమీందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు.

ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. ఇండస్ట్రీలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.